# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

18 వ వసంతంలోకి




మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


సోమవారం 27 జనవరి 2025


## ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం లక్ష్యంగా రాష్ట్రంలో నూతన పథకాల అమలు

*:దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి.*

◆ పుల్కల్ మండలం: ఈసోజుపేట , అందోల్ మండలం నేరేడు గుంటలో నాలుగు నూతన సంక్షేమ పథకాలు ప్రారంభించిన మంత్రి. ◆ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం.

◆ త్వరలో రూ.168 కోట్లతో సింగూరు పంట కాలువల సిమెంట్ లైనింగ్ పనులు ప్రారంభం.



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అన్న నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నదని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



అన్నారు. ఆదివారం పుల్కల్ మండలం ఈసోజిపేట, అందోల్ మండలం నేరడి గుంట గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆదివారం నుండి ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలను జిల్లాలో లాంచనంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలలో మంత్రి మాట్లాడారు. ముందుగా ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన సమావేశాలలో ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు.

అనంతరం ఆయా గ్రామాల్లోని లబ్ధిదారులకు ఆయా పథకాల మంజూరు పత్రాలను మంత్రి , జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఇసోజుపేట గ్రామంలో 123 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు 1992లో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఇసోజి పేటలో నిరుపేద కుటుంబాలకు 200 ఎకరాల భూమి పంపిణీ, నేరడిగుంట లో గతం లో 250 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగింది అన్నారు. త్వరలో 168 కోట్లతో సింగూరు ప్రాజెక్టు నుండి అందోల్ నియోజకవర్గం లోని పంట పొలాలకు నీరు అందించే పంట కాలువలకు సిమెంట్ లైనింగ్





పనులు ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. నియోజకవర్గంలో విద్యా వైద్య కళాశాలలో ఏర్పాటుచేసి నీటి తరం విద్యార్థులు విద్యాపరంగా అభివృద్ధి చెందేలా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాల ఫలాలు చిట్టచివరి ప్రజలకు చేరేవరకు సంక్షేమ పథకాలు నిరంతరముగా కొనసాగుతాయని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యక్రమం నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని విడతలవారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందజేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి దశలో పూర్తిగా ఇండ్లు లేని ఖాళీ స్థలం ఉన్న నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,డి ఆర్ డి ఓ జ్యోతి, ఆందోల్ ఆర్డిఓ పాండు, జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ చలపతిరావు, ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిఎంఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : అమెరికా ప్రయాణాన్ని ముగించుకుని భారతదేశానికి విచ్చేసిన జిఎంఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ గుఱ్ఱపు మచ్చేందర్ ని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన పెన్ గన్ దిన పత్రిక అధినేత నర్సింలు అనంతరం వారి చేతుల మీదుగా పెనుగన్ దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిఎంఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ గుర్రపు మచ్చేందర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా రాసే వార్తాపత్రిక అని వారన్నారు ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కౌడిపల్లి గ్రామానికి ఉత్తమ సేవ ప్రశంసా పత్రాలు అందజేత





కౌడిపల్లి మేజర్ న్యూస్: భారత 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్నటువంటి ఉద్యోగులకు వారి సేవలను గుర్తించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఇందులో భాగంగా కౌడిపల్లి గ్రామానికి చెందిన అబీద్ మీయా కండక్టర్ కు ఉత్తమ సేవ ప్రశంసా పత్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా అందజేశారు. అబీద్ మీయా నర్సాపూర్ డిపోలో గత 15 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారు. అలాగే కౌడిపల్లి గ్రామానికి చెందిన చంద్రం శుభరేఖ నర్సింగ్ ఆఫీసర్ గా ఉత్తమ సేవ ప్రశంసా పత్రాన్ని డాక్టర్ జి వీరారెడ్డి సూపరిండెంట్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. కాగా తను ప్రస్తుతం కరీంనగర్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నర్సింగ్ ఆఫీసర్ గా చేస్తున్నారని తెలియజేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రశంస పత్రాలను అందుకోవడం చాలా సంతోషకరంగా ఉందని ఈ సందర్భంగా ఉద్యోగులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## బొల్లారం మున్సిపాలిటీ ఉత్తమ రెవెన్యూ ఆఫీసర్ గా ఆర్ ఓ టీ.నర్సింలు కలెక్టర్ వల్లూరి క్రాంతి చేతుల మీదుగా ప్రశంస పత్రం



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీలో ఉత్తమ రెవిన్యూ ఆఫీసర్ గా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పరిశీలన సమర్థవంతంగా నిర్వహించడం లో క్రియాశీలకంగా వ్యవహరించినందున, ఆస్తి పన్ను వసూళ్లలో మంచి ప్రగతి సాధించిన, మున్సిపాలిటీ ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించినందున కమిషనర్ మంగతాయారు సిఫారసు మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల వేదికపై సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఉత్తమ రెవిన్యూ ఆఫీసర్ గా టి. నర్సింలు కు కలెక్టర్ వల్లూరి కాంతి చేతుల మీదుగా ప్రశంసా పత్రని అందజేశారు.ఆర్వో టి.నర్సింలు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వల్లూరి కాంతి చేతులు మీదుగా ప్రశంసా పత్రం అందజేసినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్ కి, కమిషనర్ కి, పాలకవర్గానికి, తోటి సహొద్యోగులకు, పట్టణ ప్రజలకు, మీడియా మిత్రులకు టి.నర్సింలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మున్సిపల్ కార్యవర్గం సిబ్బందికి 76 వ రిపబ్లిక్ దినోత్సవ శుభాకాంక్షలు
## మున్సిపల్ చైర్ పర్సన్ గన్నే వనిత భూం రెడ్డి



దుబ్బాకఆర్సీ. సూర్యమేజర్ న్యూస్: దుబ్బాక మున్సిపల్ 20 వార్డుల ప్రజలకు మున్సిపల్ పాలకవర్గం మున్సిపల్ సిబ్బందికి 76 రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలియజేసిన మున్సిపల్ చైర్ పర్సన్ వనిత భూ%శీ%రెడ్డి. ఈ సందర్భంగా చైర్ పర్సన్ వనిత భూమ్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు అన్ని అభివృద్ధి పనులలో నాకు సహకరించిన మున్సిపల్ పాలకవర్గం మున్సిపల్ సిబ్బందికి 20 వార్డుల ప్రజలకు పేరుపేరునా శుభాకాంక్షలు తెలియజేస్తూ గత ఐదు సంవత్సరాలు నేను పాలకవర్గం చేసిన అభివృద్ధి పథకాలలో భాగంగా రెండు సంవత్సరాలు కరోనా వచ్చినా మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు సోలిపేట రామలింగారెడ్డి. గతంలో పార్లమెంటు సభ్యులుగా ఉన్న ఈ కొత్త ప్రభాకర్ రెడ్డి. సిద్దిపేట శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు. బి ఆర్ ఎస్ పార్టీ గత రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట చంద్రశేఖర రావు. సహకారంతో మొట్టమొదటిగా ఏర్పడ్డ దుబ్బాక మున్సిపాలిటీ ఐదు సంవత్సరాల నుండి ఇప్పటివరకు మేము చేసిన పాలు అభివృద్ధి పనుల్లో భాగంగా ఐటీసీ ఇంటిగ్రేటెడ్ బిల్డింగ్ వంద పడకల హాస్పిటల్ నూతన బస్టాండ్ నిర్మాణం 1000. డబల్ బెడ్ రూములు మున్సిపాలిటీలో సీసీ రోడ్ల నిర్మాణం డ్రైనేజీ నిర్మాణం అన్ని వార్డులలో మంచి నీటి బోర్లు వేయడం జరిగిందన్నారు. వీటితోపాటు పలు వార్డులలో యువత కొరకు జిమ్ లు 10 కోట్ల నిర్మాణంతో ప్రభుత్వ పాఠశాల పిల్లల పార్క్ మున్సిపాలిటీ మొత్తం మున్సిపాలిటీలో మొత్తం ఇనుప పోల్ స్థలంలో సిమెంట్ పోల్ శృతి వనం క్రీడా ప్రాంగణాలు సంక్షేమ పథకాలలో భాగంగా ప్రతి ఒక్క కుటుంబానికి అన్ని రకాల సహకారం చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో వచ్చిన పదికోట్ల రూపాలు ఈ ప్రభుత్వం నిలిపివేయడం అభివృద్ధికి కొంత అంతరయం జరిగిందన్నారు. చివరి సమయంలో దుబ్బాక రెవెన్యూ డివిజన్ రింగ్ రోడ్డు ఏర్పాటు కాకపోవడం కొంత బాధగానే ఉందన్నారు. ఐదు సంవత్సరాలు మున్సిపల్ పాలకవర్గం దుబ్బాక మున్సిపల్ సిబ్బంది 20 వార్డుల ప్రజలు నాకు అందించిన సహకారం ఎప్పటికీ మర్చిపోననితెలియజేశారు. పేరుపేరునా26 జనవరి2025 రిపబ్లిక్ డే రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రాజ్యాంగం రాసిన మహనీయులకు మరొక్కసారి గుర్తు చేసుకుంటూ ప్రజలందరూ అభివృద్ధి పథంలో పార్టీలకు అతీతంగా కలిసి ఉన్నప్పుడే ఎక్కడైనా పని అభివృద్ధి పనులు జరుగుతాయన్నారు. ప్రజలందరికీ రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీలకు అతీతంగా పరిపాలన కొనసాగించాలని కోరారు.

## ముబారక్ పూర్ బి గ్రామం లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ సదాశివపేట మండల శాఖ ఆధ్వర్యంలో ముబారక్ పూర్ బి గ్రామంలో మండల అధ్యక్షులు కర్ణం ఆదిత్య ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కర్ణం ఆదిత్య జాతీయ పతాకావిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు దర్జీ సుధాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబదాస్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు, వీర కృష్ణారెడ్డి, యువర్ మోర్చా అధ్యక్షులు ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు భరత్ యాదవ్, నాగరాజ్, కాశీనాథ్, ఉరడి నగేష్, సీనియర్ నాయకులు హరీష్, జగన్, మధు మరియు మండల కమిటీ సభ్యులు మరియు ముబారక్పూర్ బి గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న నాలుగు పథకాల అమలు కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు




దుబ్బాకఆర్సీ. /అక్బర్ పేట భూంపల్లి మేజర్ న్యూస్: మండల పరిధిలోని రామేశ్వరం పల్లి గ్రామంలో ఆదివారం రోజున తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభోత్సవం చేస్తున్న నాలుగు పథకాలు 1) రైతు భరోసా 2) ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 3) తెల్ల రేషన్ కార్డులు 4) ఇందిరమ్మ ఇండ్ల పథకాలను పేదలకు అందించాలని సదుద్దేశంతో అక్బర్ పేట భూంపల్లి మండలంలోని రామేశ్వర పల్లి గ్రామంలో ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సందేశాన్ని భారీ స్క్రీన్ ఏర్పాటుచేసి ప్రజలకు తెలియజేసిన అధికారులు. అర్హులైన లబ్ధిదారులకు నాలుగు పథకాలకు సంబంధించి మంజూరి లెటర్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్ మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్తే వెంకటేశం భూంపల్లి భీమ్ రావు కూతురి చందు దేవర మైపాల్ యాదవ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు పూజారి నారాయణ పల్లె సుధాకర్ పల్లె అనిల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పల్లె ఆనందం గొల్ల భూమలింగం ప్రశాంత్ పెద్ద ఎత్తున నాయకులు అధికారులు మండల స్పెషల్ ఆఫీసర్ నాగేశ్వరరావు తహసిల్దార్ పి చంద్రశేఖర్ మండల వ్యవసాయ అధికారి సత్యాన్వేష్, స్పెషల్ ఆఫీసర్ నరేందర్ రెడ్డి, టి ఏ తిరుపతిరెడ్డి, ఏఈఓ అనూష, పంచాయతీ కార్యదర్శి, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## 12వ వార్డులో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు
### - జాతీయ జెండాను ఆవిష్కరించిన పులిమామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని 12 వ వార్డులో ఏర్పాటు చేసిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరణ చేసి జాతీయ గీతాని ఆలాపించడం జరిగింది. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ ఈ రోజు భారత దేశానికి పెద్ద జాతీయ పండుగ, స్వాతంత్రం వచ్చాక కూడా బ్రిటిష్ చట్టాలే అమలులో ఉండేవని, దానికి మన రాజ్యాంగ రచయిత డా. బి ఆర్. అంబేద్కర్ నాయకత్వంలో డా. బాబు రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో మనకు రాజ్యాంగాన్ని రచించడం జరిగిందన్నారు. ఈ రాజ్యాంగానికి 2సంవత్సరాల 11 నెలల 18 రోజుల సమయం పట్టిందన్నారు. ఎంతో ఓర్పుతో వివిధ దేశాల్లోని మంచి మంచి సంస్కరణలను తీసుకొని దీనిని రాయడం జరిగింది. జనవరి 26, 1950 వలన భారతదేశం స్వయం సంపత్తి దేశంగా విద్యా, వైద్యం అభివృద్ధి చెందదానికి అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలులోకి వచ్చింది. కాబట్టి ఈ రోజును మనం గణతంత్ర దినోస్తవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉషాకిరణ్ సభ్యులు మరియు పి.ఎం.ఆర్. యువసేన సభ్యులు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిది నిరుపేదలకు వరం

### : దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాకఆర్సీ. సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక నియోజక వర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన బాధిత కుటుంబాలకు సి ఎం సహాయ నిధి నిరుపేదలకు వరం అని దుబ్బాక నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మిరుదొడ్డి మండల పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన చెప్యాల శ్యామలకు 25.000 రూపాయలు చెప్యాల గ్రామానికి చెందిన జెల్లెల ఆంజనేయులు 41.000 రూపాయలు తొగుట మండలం కేంద్రానికి చెందిన కసర్ల మల్లయ్య 22,000 రూపాయలు వెంకట్రావుపేట గ్రామానికి చెందిన ఏంగాలి లక్ష్మీ 21,000 రూపాయల , తుక్కాపూర్ గ్రామానికి చెందిన బర్రెంకల పుష్ప 60,000 రూపాయల లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన యెన్నం రాజీరెడ్డి 17,500 రూపాయలు చెక్కులు పంపిణీ చేసిన దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరాలు పాల్గొన్నారు.

## దుబ్బాక లైబ్రరీ లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



దుబ్బాకఆర్సీ. సూర్య మేజర్ న్యూస్:మున్సిపల్ కేంద్రంలోని దుబ్బాక లైబ్రరీ లో పాఠకులు కలిసి గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక లైబ్రరీ పాఠకులు లైబ్రేరియన్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ రాజు మాట్లాడుతూ చాలామంది మహానుభావులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు మరింత ముందుకు నడవాలని కోరారు. పాఠకులు దుబ్బాక లైబ్రరీ నీ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యూనివర్సిటీ స్థాయిలో ఉన్నటువంటి వాతావరణం లైబ్రరీ లో ఉంది అని చెప్పారు. ప్రతి ఒక్కరు వివిధ ప్రభుత్వ ఉద్యోగులకు చదువుకునే విద్యార్థులు లైబ్రరీ నీ వినియోగించుకొని సమయం వృథా చేయకుండా ఉద్యోగాలలో ఉన్నతమైన స్థాయిలో ఉండాలని కోరారు. పాఠకులు తెలియని వారికి తెలిసే విధంగా అందరికీ తెలియచేయాలని కోరారు.

## మండల కేంద్రంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించిన
## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్కపల్లి బాల్ నర్సాగౌడ్



దుబ్బాకఆర్సీ./ అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన మండల పార్టీ అధ్యక్షులు అక్కపల్లి బాల్ నర్సాగౌడ్. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్ మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత సేవాదళ్ అధ్యక్షులు పాతూరి భూపాల్ రెడ్డి జిల్లా యూత్ ఉపాధ్యక్షులు ఎల్లన్న గారి వంశీధర్ రెడ్డి యూత్ అధ్యక్షులు అబ్బుల లోకేష్ గౌడ్ మాజీ ఎంపీటీసీ పాతూరి శ్రీనివాస్ గౌడ్ అక్బర్ పేట అధ్యక్షులు కూతురి చందు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్తే వెంకటేశం భూంపల్లి భీమ్ రావు ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి ఉత్తం నరేష్,ఎదురు బాలరాజు పాపని శ్రీధర్ గౌడ్ సాయి కుమార్ వడ్డే అంజయ్య తిప్పనబోయిన విజయ గుర్రాల రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నాలుగు పథకాలను లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులు అందించిన - జిల్లా కలెక్టర్ మనుచౌదరి



కోహెడ మేజర్ న్యూస్: రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డుల ప్రారంభోత్సవం(లాంచింగ్)సందర్భంగా ఆదివారం మండలం పోరెడ్డిపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి పాల్గొన్నారు.తొలుత కార్యక్రమానికి ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రదర్శించారు.పోరెడ్డిపల్లి గ్రామంలో 125 మందికి ఇందిరమ్మ ఇండ్లు,31 మందికి కొత్త రేషన్ కార్డులు, 29 రేషన్ కార్డులలో సభ్యుల చేర్పు,410 మందికి రైతు భరోసా,18 మందికి ఆత్మీయ రైతు భరోసా పథకాల మంజూరు ఉత్తర్వులు లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు పథకాలను ఈ రోజు ప్రారంభిస్తున్నదని (లాంచింగ్),అర్హులైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేస్తున్నామని తెలిపారు.లబ్ధిదారులకు ఈ సందర్భంగా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.ప్రజా పాలన కార్యక్రమం ద్వారా,గ్రామసభలలో స్వీకరించిన దరఖాస్తులు,ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులు హైదరాబాద్ లో ప్రజాదర్బార్ కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులు,సామాజిక, ఆర్థిక సర్వే నమోదు చేసిన వివరాలు అన్నింటిని పది రోజులపాటు అధికారులతో క్షేత్రస్థాయిలో సర్వే చేసి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు.లబ్ధిదారుల జాబితాను గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రదర్శించడం జరుగుతుందని అన్నారు.ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతున్నందున అర్హత ఉండి ఈ పథకం ద్వారా లబ్ధి పొందని వారు ఎవరైనా ఉంటే మండల కేంద్రాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాల సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అలాగే లబ్ధిదారుల ఎంపిక కోసం కృషి చేసిన అధికారులను అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, పిడి హౌసింగ్ దామోదర్ రావు,మార్కెట్ కమిటీ చైర్పర్సన్ నిర్మల జయరాజ్,ఎంపీడీఓ కిష్టయ్య,తహసీల్దార్ ఎంపీఓ శోభ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య,సీనియర్ నాయకులు బస్వరాజ్ శంకర్,మంద శ్రీనాథ్,పంచాయతీ కార్యదర్శి,గ్రామస్తులు,అధికారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందించుతూ ఆటపాటల్లో పాల్గొనే విధంగా చూడాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు



రామచంద్రపురం మేజర్ న్యూస్ : తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సైన్స్ ఫెయిర్ కి ముఖ్య అతిథిగా విచ్చేసిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు పిల్లలకు చిన్న వయసు నుంచి సమాజంలో ఉన్న సమస్యలపై అవగాహన మరియు వాటికి పరిష్కారాన్ని కనుగొనే గుణాన్ని పెంపొందించాలని తల్లిదండ్రులను సూచన చేశారు. పిల్లలను తరగతి గదులకే పరిమితం చేయకుండా వారిని ఆటపాటలలో కూడా పాల్గొనే విధంగా ప్రోత్సహించాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు ప్రతిభ కనబడచినటువంటి పిల్లలకు బహుమతులను, మెడల్స్ మరియు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వరగారి రమణ కార్యనిర్వాహక సభ్యులు రవి రమణ, రవీందర్, సైన్స్ ఫెయిర్ కన్వీనర్ శ్రీనివాస్, తెల్లాపూర్ బిజెపి అధ్యక్షులు రాంబాబు కౌన్సిలర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే సంజీవరెడ్డి

కల్హేర్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండలంలోని రాపర్తి గ్రామంలో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అధికారులు, స్థానిక నాయకులతో కలిసి అట్టహాసంగా ప్రారంభించి, పథకాలకు సంబంధించిన లబ్ధిదారులకు మంజూరి పత్రాలను పంపిణీ చేసిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ గత పదేళ్లు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి ఒక డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, ఒక రేషన్ కార్డు ఇవ్వలేదని కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం కాలంలోనే ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేస్తున్నామని ప్రభుత్వం పదేళ్ల కాలంలో చేయలేనిది ఒక సంవత్సర కాలంలోనే చేసి






చూపించామని వారు అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేసి చిప్ప చేతికిచ్చిన, ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకుంటూ 50వేల ఉద్యోగాలను భర్తీ చేసుకున్నామని, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని, రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని,ఇంకా కొంత మందికి కొన్ని టెక్నికల్ ప్రాబ్లం వలన కొంతమంది అవ్వాల్సింది వారిని కూడా గుర్తించి తప్పకుండా రుణమాఫీ చేస్తామన్నారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామని. రైతు భరోసా కింద రైతులకు ఎకరానికి రూ.12 వేలు ఇస్తామని, ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట మండల ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, మరియు రాపర్తి గ్రామ ప్రజలు పెద్దలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

## మురిసిన మువ్వన్నెలు ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



అమీన్ పూర్ మేజర్ న్యూస్ : అమీన్పూర్ పట్టణ పరిధిలోని సృజనలక్ష్మి, ఎన్నారై- శ్రీనివాస్ నగర్ కాలనీలలో గణతంత్ర దినోత్సవ సంబరాలు అంబరానంటాయి, కాట శ్రీనివాస్ గౌడ్ సుధారాణి ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ జెండాను ఎగురవేసి తమ దేశభక్తిని చాటుకున్నారు. ప్రతి ఒక్కరికి 76 వ ,గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ%ొ% గణతంత్ర దినోత్సవం భారతదేశము ఒక్క రాజ్యాంగంబి అమలు అయిన రోజును జరుపుకునే ఉత్సవం ప్రతి సంవత్సరం జనవరి 26 న ఈ వేడుకలు ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శశిధర్ రెడ్డి, రవీందర్ ముదిరాజ్, సుధాకర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం: జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని నాగ్వర్ గ్రామం ఆదర్శ గ్రామంగా తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్లు ఆత్మీయ భరోసా,రైతు భరోసా,రేషన్ కార్డులు గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆదర్శ గ్రామం అయిన నాగ్వార్ గ్రామంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వ పథకాలు మంజూరైన లబ్ధిదారులకు మండల అధికారులు ప్రజాప్రతినిధుల చేత సంక్షేమ పథకాల ధృవీకరణ పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి గారికి,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆందోల్ నియోజక వర్గంలో 9 మండలాలలో రాయికోడ్ మండలానికి అత్యధికమైన ప్రాధాన్యత ఇస్తానాన్న మంత్రి గారికి మండల ప్రజల తరపునా ధన్యవాదాలు తెలిజేశారు.గత ప్రభుత్వం 10 ఏళ్ళలలో చేయలేని అబివృద్ధి పనిని కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోనే సాధించింది అన్నారు. బుదేర నుంచి సరూర్ జాతీయ రహదారికి 85 కోట్ల రూ.నిధులు మంజూరు చేసిన ఘనత దామోదర రాజనరసింహ గారిదే అన్నారు.అంతే కాకుండా 50 మెట్లు టన్నుల గోదామును రాయికోడ్ మండలానికి మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రాయికోడ్ మండలం చిమ్నపూర్లో ప్రభుత్వ ఐటిఐ కలశాల త్వరలోనే ఏర్పాటు చేయబోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, మండల ప్రత్యేక అధికారి జగదీష్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు యూత్ అధ్యక్షులు విదర్షన్ రెడ్డి,మాజీ యూత్ అధ్యక్షులు ఏ ప్రభాకర్,తాజా మాజీ సర్పంచ్ లు కేదార్నాథ్ పాటిల్, బసిద్ పాటిల్,వీరభద్ర ఆలయ చైర్మన్ సతీష్ కులకర్ణి, పిఎస్ సి చైర్మన్ నాగిశెట్టి పటేల్, మాజీ ఎంపీటీసీ మహంకాళీ,ఆలయ కమిటీ వైస్ చైర్మన్ గువ్వ భీమన్న, నాయకులు రాఫిక్, హన్మ గౌడ్, కాశీనాథ్ పాటిల్, మాజీ సర్పంచులు ఎంపిటిసిలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పతాకావిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్ ఏం.మను చౌదరి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆదివారం రోజున జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ గ్రౌండ్ లో నిర్వహించిన వేడుకలకు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ మను చౌదరి హాజరై పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం పతాకావిష్కరణ చేశారు. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై కలెక్టర్ సందేశం ఇచ్చారు.అనంతరం కమిషనర్ అనురాధ, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి స్వాతంత్ర్య సమర యోధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, జిల్లా అధికారులు, పలు శాఖల ఉద్యోగులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమం కోసమే పథకాలు అర్హులందరికీ అందించే బాధ్యత ప్రభుత్వానిది

## ఇసోజీపేట గ్రామంలో నాలుగు సంక్షేమ పథకాలు ప్రారంభించిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి

● 100 కోట్లతో టూరిజం, త్వరలో మెయిన్ రోడ్డు నుండి సింగూర్ ప్రాజెక్ట్ వరకు రోడ్డు వెడల్పు
● బస్వాపూర్ చౌరస్తా వద్ద నవోదయ స్కూల్ బిల్డింగ్ శంకుస్థాపన ● ఉమ్మడి పుల్కల్ మండలం లో వెయ్యి కోట్ల నిధులతో అభివృద్ధి పనులు : వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ





పుల్కల్ మేజర్ న్యూస్‌బీ పుల్కల్ మండల పరిధిలోని ఈసోజీపేట గ్రామంలో ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాలు రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కలెక్టర్ వల్లూరి క్రాంతి తో కలిసి ప్రారంభించారు లబ్ధిదారులకు సర్టిఫికెట్ అందజేశారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి పుల్కల్ మండలానికి గెలిచిన సంవత్సర కాలంలో 1000కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టానని త్వరలో ప్రారంభించబోతున్నానని తెలిపారు డిప్యూటీ సీఎం గా ఉన్నప్పుడు 350 కోట్లతో జేఎన్టీయూ మళ్లీ ఇప్పుడు నూతన పోలీస్ స్టేషన్, హాస్పిటల్ మంజూరు చేయడం జరిగిందని అలాగే తాగుదాం పల్లి చౌరస్తా నుండి సింగూర్ ప్రాజెక్ట వరకు వన్రో వే రోడ్డు వెడల్పు జరుగుతుందని తెలిపారు 100 కోట్లతో సింగూర్ టూరిజం, 168 కోట్లతో కెనాల్ సి
సి పనులు, పాఠశాలల భవనాలు అనేక అభివృద్ధి పనులు పుల్కల్ మండల



ప్రజల కోసం ముందు చూపుతో ప్రారంభించబోతున్నామని తెలిపారు త్వరలో నవోదయ స్కూల్ భవనానికి స్థలం పరిశీలించడం జరిగిందని శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్డీవో పాండు, డి ఆర్ డి ఏ జ్యోతి, మండల్ స్పెషల్ ఆఫీసర్, బాల్రాజ్, తాసిల్దార్ కృష్ణ, పి ఆర్ ఏ ఈ శశి కుమార్, ఎంపీఓ శ్రీకాంత్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గారెడ్డి, రామచంద్రారెడ్డి,లక్ష్మారెడ్డి, గోవర్ధన్, అంజయ్య, బోయిని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ల ఐక్యవేదిక అధ్యక్షుడు కృష్ణ, ఎట్టి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ కుమార్, సిడిఆర్ యువసేన అధ్యక్షుడు విక్రమ్, మాజీ సర్పంచ్ ప్రభాకర్, మిన్పూర్ దుర్గయ్య, రాములు ,మన్న విటల్, గణపతి, యువజన సంఘాల అధ్యక్షుడు దామోదర్, ఫక్రుద్దీన్, కోడూరు రవీందర్, మేతరి శ్రీనివాస్, దత్తు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఖేడ్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ సంబరాలు

### తాసిల్దార్ మైదానంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ కుమార్ షట్కర్

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల.సంజీవరెడ్డి అలాగే పలు ప్రభుత్వ కార్యాలయాలలో మరియు ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ పాల్గొని త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించారు అలాగే పట్టణంలోని తహసిల్దార్ మైదానంలో ఎన్నడు లేని విధంగా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఏర్పాటుచేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి గణతంత్ర దినోత్సవ సంబరాలలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్



షట్కర్ ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి నియోజకవర్గంలోని వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులు వారి వివిధ నాటకాలను నృత్యాలను ప్రదర్శించారు అనంతరం నారాయణఖేడ్ నియోజకవర్గంలోని వివిధ డిపార్ట్మెంట్ సంబంధించిన అధికారులలో ఉత్తమ అధికారులను గుర్తించి వారికి బహుమతిని ప్రధానం చేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి మరియు ఎంపీ సురేష్ కుమార్ షెత్కర్ ఈ కార్యక్రమంలో వారి వెంట వివిధ డిపార్ట్మెంట్ లకు సంబంధించిన ఉన్నతాధికారులు మరియు



నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులు ఉపాధ్యాయులు యాజమాన్య బృందం మరియు నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్, వైస్ చైర్మన్ దారంశంకర్ సెట్, కౌన్సిలర్ లు మరియు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను నాయకులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ పరిధిలో ప్రారంభోత్సవాలు చేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి






దుబ్బాకఆర్సీ. సూర్యమేజర్ మేజర్ న్యూస్: పలు అభివృద్ధి పనులకు అదివారం రోజున ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రారంబోత్సవాలు శంకు స్థాపనలు చేశారు. దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని చెల్లాపూర్ 2వ వార్డ్ లో 3లక్షలు రూపాయలు తో సీసీ రోడ్డు నిర్మాణ పనులు 2లక్షలు రూపాయలు తో కిచెన్ షెడ్డు ప్రారంభించి యాదవ కమ్యూనిటీ హాల్ పరిశీలించారు. రాజక్కపేట కామన్ ని ప్రారంభించిన దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి. లచ్చపేట 10వ వార్డ్ లో వార్డ్ ఆఫీస్ భవనం గంగపుత్ర సంఘం భవనాలను ప్రారంభించారు. మల్లన్నసాగర్ కాలువ లో సాగునీటిని పరిశీలించి పంటలు ఎండిపోకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.గత ముఖ్యమంత్రి కెసిఆర్ మున్సిపాలిటీ ల అభివృద్ధి కోసం ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారని వివిధ కులసంఘాలకు భవనాలు నిర్మించిన ఘనత వారిదే అని చెప్పారు. మున్సిపాలిటీ లో సీసీ రోడ్లు వైకుంఠ దామాలు ఉద్యానవనాలు చిల్డ్రన్స్ పార్క్ లు మార్కెట్ లు అభివృద్ధి పనులు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో జరిగాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దుబ్బాక పట్టణంకి మరిన్ని నిధులు తీసుకుని వచ్చి అన్ని రకాలుగా అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో తెలంగాణా రాష్ట్ర ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మునిసిపల్ చైర్మన్ గన్నే వనిత భూంరెడ్డి, 2వ వార్డ్ కౌన్సిలర్ గోనెపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి 10వ వార్డ్ కౌన్సిలర్ నంద్యాల శ్రీజ శ్రీకాంత్ ఇతర ప్రజాప్రతినిధులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలు



రామచంద్రాపురం మేజర్ న్యూస్ : 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ గాజుల బాబు చౌరస్తా మెయిన్ షాపింగ్ సెంటర్లో ఏకే ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖదీర్ గారి అధ్యక్షతనలో ఏర్పాటు చేసిన జెండా వందనం కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిసిసి సెక్రెటరీ షేక్ అబ్దుల్ గని గారు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, వర్తక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఈనెల 30న తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలి



మద్దూర్/మేజర్ న్యూస్ : చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం ఈ నెల 30న అఖిలపక్షం ఆధ్వర్యంలో తలపెట్టిన మహా ధర్నాను విజయవంతం చేయాలని మద్దూరు మండల కేంద్రంలో అఖిల పక్ష నాయకులు వాల్ పోస్టర్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ మద్దూర్ దూళ్మిట్ట మండలాల ఇన్చార్జ్ మలిపెద్ది మల్లేశం అధ్యక్షతనగా ఆదివారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గతంలో ఈ ప్రాంతం నుండి ఎంపీగా గెలిచిన ఇప్పటి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేర్యాల రెవెన్యూ డివిజన్ కోసం సహకరిస్తానని చెప్పి ఏ ఉద్యమాలు చేయకుండా రెవెన్యూ డివిజన్ కావాలని అడగకుండా ఏటూరు నాగారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు ఆయన సహకరించినట్లు తెలిపారు. చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేసేంతవరకు అఖిలపక్షం ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం ఈ నెల 30న తలపెట్టిన మహా ధర్నా తో పాటు జిల్లా వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేసేందుకు వెనకాడే ప్రసక్తి లేదని వారు డిమాండ్ చేశారు. ఈనెల 30న చేపట్టే ధర్నాకు మండల వ్యాప్తంగా భారీ సంఖ్యలో తరలివచ్చి మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల్ నరసయ్య, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి, బిజెపి జిల్లా కార్యదర్శి బూరుగు సురేష్ గౌడ్, తెలుగు యువత రాష్ట్ర నాయకులు ఒగ్గు రాజు, బిఆర్ఎస్ మద్దూర్ దూళ్మిట్ట మండలాల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరి, సిపిఎం మండల కార్యదర్శి ఎండి షఫీ, బిజెపి మండల అధ్యక్షులు కోడం యాదగిరి, మాజీ జెడ్పిటిసి నాచగోని పద్మ వెంకట్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ భావండ్లపల్లి కృష్ణ బి ఆర్ ఎస్ నాయకులు చొప్పరి సాగర్, సుందరగిరి పరుశు రాములు గౌడ్, మంద సుమన్, జీడి కంటి సుదర్శన్, బొల్లు చంద్రమౌళి తాళ్లపల్లి బిక్షపతి, ఎండి షకిల్, సిద్ధిక్, ఫయాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యం- పిసిసి సభ్యులు మున్నూరు కిషన్



రేగోడు మేజర్ న్యూస్: ప్రభుత్వ సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క నిరుపేదకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పిసిసి సభ్యులు మున్నూరు కిషన్ అన్నారు. ఆదివారం రేగోడు మండలం లోని గజ్వాడా గ్రామం పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికయింది. ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డుల పంపిణీ,పథకాల లబ్ధిదారులకు మంజూరి గుర్తింపు కార్డులను పిసిసి సభ్యులు మున్నూరు కిషన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు, మండల ప్రత్యేక అధికారి మల్లేశం,అధికారులు ప్రజాప్రతినిధుల చేతులమీదుగా లబ్ధిదారులకు అందించారు, ప్రజా పాలన నిరంతర ప్రక్రియ అని ఈ పథకాలు రాని లబ్ధిదారులు అధైర్యపడవద్దని దరఖాస్తు చేసుకుంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు అందరికీ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నరేష్, ఎంపీడీవో సీతా రావమ్మ, ఏవో జావిద్, ఏపీఓ జగన్ మోహన్ సింగ్, ఈసి జగదీష్, ఆర్ఐ ఫెరోజ్, మాజీ ఎంపీపీ సరోజన సాయిలు, మండల కాంగ్రెస్ యూత్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు, భద్ర రెడ్డి, లక్ష్మణ్, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు ప్రభాకర్ , జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## 76వ గణతంత్ర దినోత్సవాలు వేడుకలు



కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలంలో 76వగణతంత్ర దినోత్సవం సందర్భంగా కొల్చారం మండలం గ్రామాల వ్యాప్తంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు కొల్చారం మండల కార్యాలయం ఎంపీ డీవో పోలీస్ స్టేషన్ స్కూల్ సంఘమిత్ర యువజన సంఘాలతో పాటు కొల్చారం గ్రామ పంచాయతీ మరియు ముదిరాజ్ సంఘ భవనం సమీపంలో జండా ఎగరవేసి వందనాలు సమర్పించారు అనంతరం స్కూల్ పిల్లలకు మిఠాయిలు పంపకాలు చేశారు ఈ కార్యక్రమంలో కొల్చారం మండలం ఎమ్మార్వో మహమ్మద్ గఫర్ మియా డి టీ నాగ వర్ధన్ కొల్చారం పోలీస్ స్టేషన్ ఎస్ఐ మహమ్మద్ గౌస్. ఎంపీడీవో కృష్ణవేణి ముదిరాజ్ సంఘ అధ్యక్షుడు సార్ సుదర్శన్. సంఘమిత్ర యువజన సంఘం అధ్యక్షులు బిట్ల అశోక్ వర్కల చంద్రశేఖర్. కొల్చారం గ్రామ పంచాయతీ సెక్రటరీ అంజయ్య తాజా మా జీ సర్పంచ్ కరెంట్ రాజా గౌడ్ చెన్నయ్య. సొసైటీ చైర్మన్ మనోహర్ బిట్ల నర్సింలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవన్న గారి శేఖర్ మహేశ్వర్ రెడ్డి బాలరాజు.బిజెపి నాయకులు జూలకంటి సంగమేశ్వర్ తమ్మలి సంతోష్ రాజేందర్ గౌడ్ బి ఆర్ఎస్ నాయకులు కృష్ణ గ్యాస్ కృష్ణ చిన్న రాములు ముత్యం ప్రవీణ్ కుమార్ చౌరి గారి భాస్కర్ సాయి చౌరి గారి సుధాకర్ దొంకెన మల్లేష్ మరియు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రజలు గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## బ్రహ్మకుమారి సెంటర్ ను సందర్శించిన పాఠశాల విద్యార్థులు

రామచంద్రపురం మేజర్ న్యూస్ : బ్రహ్మ కుమారీస్ సెంటర్ను జిల్లా పరిషత్ పాఠశాల నుంచి దాదాపు 80 మంది అనాథ పిల్లలు సందర్శించారు. ప్రధానోపాధ్యాయుడు సోదరులు లక్ష్మణ్ ఉపాధ్యాయులు మరియు సిబ్బందితో కలిసి పిల్లలకు నాయకత్వం వహించారు. ఈ ప్రత్యేక కార్యక్రమం లో వారికి ఆధ్యాత్మిక జ్ఞానం తో పాటు , ధ్యాన సాధన, ఆటలు, బ్రహ్మభోజనం..అందరు చేసారు . వివిధ రంగాలకు చెందిన విశిష్ట అతిధులు చిన్నారులను ఆశీర్వదించి వారిలో స్ఫూర్తి నింపిన వారిలో శ్రీమతి మాలతి, జనరల్ మేనేజర్ ఫైనాన్స్, బీహెచ్ఈఎల్ డాక్టర్ శ్రీమతి బితికా నోవా, జి ఎం మెడికల్ సర్వీసెస్, సోదరులు అరుణ్ కుమార శ్రీనివాస్ , అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్, సోదరులు అవధానులు, ప్రెసిడెంట్, బీహెచ్ఈఎల్ హెచ్ఐజి సొసైటీ మరియు సెక్రటరీ ఆర్ఎస్ఎస్ సోదరులు అంబ్రోస్, కరస్పాండెంట్, జ్యోతి మరియు సెయింట్ ఆన్స్ హై స్కూల్స్, సిస్ ఉమా రాజేశ్వరి, ప్రిన్సిపాల్, జ్యోతి విద్యాలయ, ప్రొఫెసర్ అడపా రామారావు, మాజీ బీహెచ్ఈఎల్ జిఎం సోదరులు శైలేష్, సతయ సాయి కన్వీనర్ బ్రహ్మ కుమారీస్ పిల్లలకు కార్పెట్లు మరియు ఇతర అవసరమైన వస్తువులను విరాళంగా ఇచ్చింది. బ్రహ్మకుమారీస్ బీహెచ్ఈఎల్ సెంటర్ ఇన్చార్జ్ సిస్టర్



బీకే నిర్మలాజీ చిన్నారులకు స్వాగతం పలికి ఆశీర్వదించగా, బ్రహ్మకుమారీస్ నేషనల్ మీడియా కోఆర్డినేటర్ సోదరి బీకే సరళ చిన్నారుల్లో స్ఫూర్తి నింపారు. ఈ కార్యక్రమంలో బీహెచ్ఈఎల్ సెంటర్ సభ్యులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరు విశ్వాసాన్ని కలిగి ఉండాలి

### బొల్లారం మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పారిశ్రామికవాడలో 76'వ గణతంత్ర వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వి.చంద్రారెడ్డి స్థానిక పోచమ్మబస్తీ, వైయస్సార్ కాలనీ, కొత్త బస్టాండ్, బీరప్ప బస్తి, మల్లన్న బస్తీ'లలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని అధికారులతో, స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి జాతీయ జెండాను ఎగరవేసి స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరులు, భాతర రాజ్యాంగ రూపకర్తలకు జోహార్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందించే విధంగా పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. దృఢమైన భారత రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరు విశ్వాసాన్ని కలిగి ఉండి గౌరవించాలని సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ సి.ఐ రవీందర్ రెడ్డి, అధికారులు, స్థానిక నాయకులు జైపాల్ రెడ్డి, సంపత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, వరప్రసాద్ రెడ్డి, అనిల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు గోపాలమ్మ, చంద్రయ్య, నర్సింహారాజు, మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్, చక్రపాణి, చంద్రారెడ్డి, వెంకటయ్య, రాజ్ గోపాల్, దిననాథ్, రాజారామ్, శ్రీమన్నారాయణ, జె.జె సింగ్, నరేందర్, లక్కన్, సత్యనారాయణ, నర్సింహులు, శ్రీను, వెంకట్, శ్రీనివాస్ చారీ, దిగంబర్, "మా అంభి మహిళా సేవా సమితి" సభ్యులు, ఆటో యూనియన్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇరు వర్గాల మధ్య వార్

### - ఇలానే కొనసాగితే పార్టీ మనుగడకే ముప్పంటున్న పలువురు



రేగోడు మేజర్ న్యూస్: జాతీయ జెండా సాక్షిగా కాంగ్రెస్ లో గ్రూపు విభేదాలు ఒక్కసారిగా బహిర్గతమయ్యాయి. ఎన్నో నెలల నుంచి అంతర్గతంగా ఉన్న గ్రూపు తగాదాలు రోడ్డెక్కాయి. ఈ సంఘటన మెదక్ జిల్లాలోని రేగోడు మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. మండల కేంద్రమైన రేగోడులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్ దిగంబరావ్ జెండా ఎగురవేసిన అనంతరం గొడవ మొదలయింది. రేగోడుకు మండల స్థాయి పదవులు కానీ మరియు ఇతర విషయాల్లో మండల మండల కేంద్రమైన రేగోడు గ్రామాన్ని చిన్న చూపు చూడడం శోచనీయమని కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఒకరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షున్ని ప్రశ్నించారు. మా గ్రామంలో ఎవరు ఎదగకూడదా.. బయటి వాళ్లే పాలిస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే క్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన రెండు వర్గాలు ఘర్షణ కు దిగారు. నువ్వెంత అంటే నువ్వేంత అంటూ చూసుకుందామా అంటూ ఒకరినొకరు తిట్టుకున్నారు. లో లోపట రగులుతున్న విభేదాలు బహిర్గతం కావడంతో చర్చనీయాంశంగా మారింది.అధికార పార్టీలో విభేదాలు రోడ్ ఎక్కడంతో పార్టీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తూ అసంతృప్తిని వెళ్లగకుతున్నారు. పదేళ్లపాటు కష్టపడిన కార్యకర్తలు అధికారంలో ఉండి కూడా గ్రూపు తగాదాల మధ్యన నలిగిపోతున్నారు. కాంగ్రెస్ పార్టీలో చిలికి చిలికి గాలి వానలా మారిన నేతల వ్యవహార శైలి.. ప్రతిపక్ష పార్టీలకు ఎనర్జీని నింపుతోంది. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు మూటగట్టుకున్న విభేదాలు పార్టీని నిండా ముంచే స్థాయికి వెళ్తున్నట్లు జరిగిన ఈ సంఘటన నిదర్శనంగా నిలుస్తోంది.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు



రామచంద్రాపురం మేజర్ న్యూస్ : భారతి నగర్ డివిజన్ పరిధి లోని ఏం.ఐ.జి కాలనీ లో వాని విద్యానికేతన స్కూల్, ఎం.ఐ.జి సొసైటీ ఆఫీస్,సీనియర్ సిటిజన్స్ భవన్,డి పార్క్ ,డివిజన్ వార్డ్ కార్యాలయం,శారద మహిళ మండలి, కాలనీ సొసైటీ, ఫెన్సింగ్ ఏరియా, కాలనీ,మ్యాక్ సొసైటీ కాలనీ లల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.అలాగే మ్యాక్ సొసైటీ కాలనీ లో శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయం లో నిర్వహించిన ద్వితీయ వార్షికోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని నిర్మించిన మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.ఈ వేడుకల్లో కాలనీ అధ్యక్షులు,సర్కిల్ డివిజన్ అధ్యక్షులు ,బి.అర్.ఎస్ కమిటీ అధ్యక్షులు,కాలనీ డైరెక్టర్లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సొంతగూటికి చేరుకున్న మాజీ సర్పంచ్



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నాగల్ గిద్ద మండల్ కుబతాండ తాజా మాజీ సర్పంచ్ సక్కుబాయి కిషన్ నాయక్ కాంగ్రెస్ పార్టీని వీడి ఆదివారం మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు ముదిరాజ్, మాజీ సర్పంచ్ రాజు, 5వ వార్డ్ మహిళా నాయకురాలు సుజాత, యువ నాయకులు బసవరాజ్, బంగారు రాజు, మల్లేష్, గౌరీ ప్రసాద్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**: తాజా మాజీ సర్పంచ్ మిట్టపల్లి రుషి**



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కోనాయిపల్లి గ్రామానికి చెందిన దున్నపోతుల కనకరాజు 28.స గడ్డి మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు.చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు విషయం తెలుసుకున్న తాజా మాజీ సర్పంచ్ మిట్టపల్లి ఋషి బాధిత కలసి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.భవిష్యత్తులో ఆ కుటుంబానికి అండదండలుగా నిలుస్తామని బాధిత కుటుంబ సభ్యులకు తొమ్మిది వేలరూ.ఆర్థిక సాయం అందజేశారు.వారి వెంటదున్నపోతుల రాజు, పోచయ్య, మల్లయ్య, రవి ఐలయ్య, గూడెపు కర్ణాకర్, శివరాత్రి రాజు, తదితరులున్నారు.

## విద్యార్థులందరికీ నోటుబుక్కులు పంపిణీ



రేగోడు, మేజర్ న్యూస్: విద్యార్థులందరికీ జనవరి 26 గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని నోటుబుక్కులు పంపిణీ చేశారు. నూతన ఉపాధ్యాయుడుగా ఉద్యోగం పొందిన వినయ్ పాల్ ఆదివారం ప్యారారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులందరికీ నోటుబుక్కులు,పెన్నులు పంపిణీ చేశాడు.మాజీ విద్యకమిటి బోయిని భూమయ్య,గ్రామ పెద్దలు యువకులున్నారు.

## సొసైటీ భవనాన్ని ప్రారంభించిన.. సుధా శ్రీనివాస్ గౌడ్



అమీన్ పూర్ మేజర్ న్యూస్ : 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సృజన లక్ష్మీ నగర్ కాలనీలో లావణ్య శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కాలనీ సొసైటీ భవనాన్ని ప్రారంభించిన కాట దంపతులు, సొసైటీ భవనం లేక ఇన్నాళ్లు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్న కాలనీవాసులు, ఇన్నాళ్లకు కాలనీవాసుల కల నెరవేరిందని సంతోషం వ్యక్తం చేశారు. కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... సృజనలక్ష్మి కాలనీవాసులకు అందరికీ అండగా ఉంటానని -ఏ సమస్య- వచ్చిన మీ అందరికీ అందుబాటులో ఉండి ప్రతి సమస్యను -పరిష్కారం చేస్తానని కాటా శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. నూతనంగా ఏర్పాటుచేసిన భవనాన్ని శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం చేయడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కాలనీవాసులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రావుస్ స్కూల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

కొండాపూర్ మేజర్ న్యూస్ :- మండల పరిధిలోని మల్కాపూర్ రావుస్ స్కూల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేశభక్తి పాటలతో






సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. స్వతంత్రం కోసం పోరాడిన మహనీయులను గుర్తుచేసుకున్నారు. విద్యార్థులు స్వతంత్ర సమరయోధుల వేషాధారణతో ఆకట్టుకున్నారు. ప్రతి ఒక్కరిలో దేశభక్తి కలిగి ఉండాలని మానీలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు బాగా చదువుకొని దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఇన్చార్జి నిఖిల్ తెలిపారు ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

నారాయణఖేడ్ మేజర్ న్యూస్: నారాయణఖేడ్ నియోజకవర్గం పట్టణంలోని జిఎంఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ



వేడుకలు నిర్వహించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఖేడ్ నియోజకవర్గ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చేందర్ అనంతరం జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చేందర్ విదేశీ పర్యటన ముగించుకొని వచ్చిన సందర్భంగా వారిని సన్మానించిన నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో వారి వెంట ఫౌండేషన్ ప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు ,అభిమానులు,శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు

**నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభించిన అధికారులు నాయకులు**



కొల్చారం మేజర్ న్యూస్: 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొల్చారం మండల కేంద్రం బస్టాండ్ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం కొల్చారం మండలంలోని పోతిరెడ్డి పల్లిలో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన 4 సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందించారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మండల ప్రత్యేక అధికారి రాధాకిషన్.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో గఫర్ మియా ఎంపీడీవో కృష్ణవేణి మండల వ్యవసాయ అధికారి శ్వేతా కుమారి ఏపీవో మహిపాల్ రెడ్డి డిపి నాగవర్ధన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ గవర్నమెంట్ ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డు రైతు భరోసా లబ్ధిదారులకు అందించారు ఈ సందర్భంగా మండల ప్రజలకు అందరికీ 76 గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ ఉపాధ్యక్షులు మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి ట్రెజరర్ మధుసూదన్ రెడ్డి. సీనియర్ నాయకులు దేవన్న గారిశేఖర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మారెల్లి అనిల్ కుమార్ యేళ్లు శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచులు మన్నె శ్రీనివాస్ పాండు మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి మైనార్టీ సెల్ మండల ప్రెసిడెంట్ సయ్యద్ అక్రమ్. కొల్చారం గ్రామ శాఖ నాయకులు చింతల బాలరాజు శ్రీశైలం . చిన్న గణపురం పిఎసిఎస్ చైర్మన్ మంద నాగయ్య. కిష్టాపూర్. చిన్న గన్ పూర్ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్. అశోక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమేష్ ప్రభాకర్ సత్యం వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



కొండాపూర్ మేజర్ న్యూస్: కొండాపూర్ మండల పరిధిలోని చర్ల గోపులారం అంగన్వాడి సెంటర్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు చిన్నారులు వేషధారణ ఆటపాటలతో దేశభక్తి గీతాలు కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి చిన్నపిల్లలు జాతీయ గీతాలపన దేశభక్తి గురించి మాట్లాడడం చిన్న వయసులోనే దేశభక్తి గురించి తెలుసుకోవడం అర్శించదగ్గ విషయమని కార్యక్రమంలో పాల్గొన్న వారు హర్శించరు అంగన్వాడి టీచర్ అనసూయ ఆధ్వర్యంలో చిన్నారులకు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్. గ్రామస్తులు సతీష్. నవీన్. గ్రామస్తులు విద్యానిచ్చిన విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో

### 76వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలు



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డిలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో 76 ఘనతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పట్టణ అధ్యక్షులు జార్జ్ మాథ్యూస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ రాంరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, ఎ ఎమ్ సి రాంచందర్ నాయక్, వైస్ చైర్మన్ అశోక్ రెడ్డి, టి పి సి సి రాష్ట్ర కార్యదర్శి తోపాజి అనంతకిషన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రఘుగౌడ్, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కూన సంతోష్, మున్సిపల్ కౌన్సిలర్లు నాగరాజు, వెంకటరాజు, గడ్డం సరిత తులసిరామ్, సోహైల్ అలీ, అమీర్ బేగ్, ఉదయ్ భాస్కర్, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వట్పల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ రూ .11.5 కోట్లు మంజూరు

**: దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి**

## – ఫిబ్రవరి కి వరకు ఆసుపత్రిని, సిబ్బంది క్వార్టర్లను సిద్ధం చేయాలి



వట్టిపల్లి మేజర్ న్యూస్...జిల్లాలో అసంపూర్తిగా ఉన్నారు కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణం పూర్తి చేయడానికి సిబ్బంది క్వార్టర్ల నిర్మాణానికి రూ. 11.50 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ అన్నారు. పునాదుల స్థాయిలో అసంపూర్తిగా నిలిచిపోయిన కమ్యూనిటీ ఆసుపత్రి భవనం వచె నెల ఫిబ్రవరిలో అందుబాటులోకి రావాలని అధికారులను మంత్రి ఆదేశించారు. వట్పల్లిలో ఏర్పాటు చేసిన 30 పడకల ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. మంజూరు చేసిన నిధులతో ఆస్పత్రి భవనంతో పాటు, రోగులు సిబ్బంది విశ్రాంతిభవనాలు నిర్మాణం జరిగేలా చూడాలని అధికారులను మంత్రి ఆదేశించారు. వట్పల్లి కమ్యూనిటీ ఆసుపత్రిలో 30 పడకల తో పాటు ఐదు పడకల డయాలసిస్ కేంద్రం కూడా ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కమ్యూనిటీ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే అందోల్, నారాయణఖేడ్ నియోజకవర్గాల పరిధిలోని వట్పల్లి, అల్లాదుర్గం, రాయికోడ్, రెగోడ్, న్యాల్కల్, తదితర మండలాలలో వైద్య సేవలు మెరుగుపడనున్నట్లు మంత్రి తెలిపారు. నాణ్యతతో కూడిన నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా మంత్రి అధికారులను ఆదేశించారు.



# ఘనంగా 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**: విజ్ఞాన భారతి స్కూల్ డైరెక్టర్ సత్తు.మహిపాల్ రెడ్డి**

◆ ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు ◆ వెల్లువెత్తిన ప్రశంసల జల్లు ◆ మన త్రివర్ణ పతాకం,మన దేశ గౌరవం ◆ దేశాభివృద్ధికి కృషి చేయాలి ◆ దేశ ప్రగతికి పునాదులైన రాజ్యాంగాన్ని గౌరవించాలి ◆ భిన్నత్వంలో ఏకత్వం భారత దేశానికి అందించిన వరం ◆ కర్తవ్యాలను గుర్తిస్తూ నిస్వార్థంగా సేవ చేయాలి ◆ మహాను బావుల త్యాగ ఫలితమే స్వేచా వాయువు ◆ రాజ్యాంగం అందించిన మౌలిక హక్కులను కాపాడుకోవాలి ◆ ప్రాథమిక విధులను నిర్వర్తిస్తూ దేశాభివృద్ధికి కృషి చేయాలి




మిరుదొడ్డి, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని విజ్ఞాన భారతి స్కూల్ విద్యార్థులు స్థానిక శ్రీ సీతారాముల కళ్యాణ మండపంలో 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం రోజున నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కలలు గన్న సమానత్వం సమాజ నిర్మాణానికి అందరం కట్టుబడి ఉండాలని పాఠశాల డైరెక్టర్ సత్తు మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ అన్నారు.రాజ్యాంగం అందించిన మౌలిక హక్కులను కాపాడుకుంటూ ప్రాథమిక విధులను




నిర్వర్తిస్తూ దేశాభివృద్ధికి కృషి చేయాలని కోరారు.మన త్రివర్ణ పతాకం మన దేశ గౌరవమని అన్నారు.ఎందరో మహాను బావుల త్యాగ ఫలితంతోనే స్వేచా వాయువును ఆశ్వాదిస్తున్నామని చెప్పారు.మన దేశ ప్రగతికి పునాదులైన రాజ్యాంగాన్ని గౌరవించాలనీ అన్నారు.భిన్నత్వంలో ఏకత్వం అనేది భారత దేశానికి అందించిన వరంలాంటిదని తెలిపారు.భారత రాజ్యాంగం మహత్యాన్ని గుర్తు చేసుకునే 26 వ జనవరి మన కర్తవ్యాలను గుర్తించి నిస్వార్థంగా సేవ చేయాలని కోరారు.జాతి పునాదులైన సమానత్వం , స్వేచ్ఛ,న్యాయం,సోదరాభావం అనే నాలుగు స్తంభాలు దేశభవిష్యతును మరింత ఉజ్వలంగా నిర్మించాలని ఆకాంక్షించారు.విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలను ఆలకించి వారి కళా నైపుణ్యాలను అభినందించారు.గత 35 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతంలో సేవాభావంతో స్థాపించిన పాఠశాల సాధించిన విజయాలను కొనియాడారు.పాఠశాల అభివృద్ధికి అంకిత భావంతో పని చేస్తున్న ఉపాధ్యాయుల సేవలకు విలువకట్టలేమని పేర్కొన్నారు.అన్ని రంగాలలో నాటి నుండి నేటి వరకు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ గ్రామీణ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడం జరుగుతుందని




పాఠశాల కరస్పాండెంట్ సత్తు సుజాత మాట్లాడుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుతారి ఆంజనేయులు ఉపాధ్యాయులు మంచాల సంపత్, తిరుమల రాణి, మంగ, బాలమని, స్వప్న, తార , డ్యాన్స్ మాస్టర్ నందిని తో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# సాయి హైస్కూల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నిమ్స్ హాస్పిటల్ వారి సౌజన్యంతో రక్తదాన శిబిరం**






అమీన్ పూర్ మేజర్ న్యూస్ : అమీన్పూర్ పట్టణ పరిధిలోని సాయి హై స్కూల్లో 76 వ,గణతంత్ర దినోత్సవ వేడుకలు కన్నుల పండుగ జరిపారు. వివిధ వేషధారణలతో విద్యార్థులు చక్కటి ప్రదర్శనలతో విద్యార్థులను,విద్యార్థుల –తల్లిదండ్రులను అదుర్స్ అనిపించారు, స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్ బాబు కు గౌరవ వందనముతో స్వాగతం పలికారు విద్యార్థులు, స్కూల్లో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుకున్నారు ప్రిన్సిపాల్. ఆయన మాట్లాడుతూ... 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ –విద్యార్థులు చక్కటి చదువుతో చక్కటి ప్రదర్శనతో ఉన్నత చదువులు చదివి–క్రీడల్లో –భక్తితో –మంచి పేరు సంపాదించాలని తల్లిదండ్రుల– కోరికను నెరవేర్చాలని ఆయన కోరారు. అలాగే ప్రతిహేటా నిర్వహించే నేమ్స్ హాస్పిటల్ వారి సౌజన్యంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశాం అని తెలిపారు. సుమారుగా 500 మంది రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు




రేగోడు మేజర్ న్యూస్: ఘనంగా గణతంత్ర దినోత్సవం జనవరి26 పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రమైన రేగోడుతోపాటు మండలంలోని గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు,పార్టీ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగరవేసి గణతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ అనంతరం తహసిల్దార్ నరేష్, ప్రజా ప్రతినిధులతో కలిసి విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులను అందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నరేష్, ఎంపీడీవో సీతా రావమ్మ, ఆర్ఐ ఫెరోజ్, ఏఎస్ఐ మల్లయ్య, మండల పరిషత్ సూపరిండెంట్ రమేష్, ఏపీఓ జగన్ మోహన్ సింగ్, ఈసీ జగదీష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు, మాజీ జెడ్పిటిసిలు,యాదగిరి, రాజేందర్ పాటిల్, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు చోటు భాయ్, మాజీ ఎంపీటీసీలు మన్నే నరేందర్,గొల్ల నర్సింలు, పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ లు శ్యామ్ రావు కులకర్ణి, రాధా కిషన్ గుప్తా, మాజీ సర్పంచ్ మన్నే విజయభాస్కర్, శంకరప్ప, తుల్జా రామ్ గౌడ్, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మండల పరిధిలోని జూకల్ గ్రామంలో ఆదివారం ప్రజా పాలనలో 4 సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఈ నాలుగ్గు పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు ఇట్టి పథకాలను సద్వినియోగ్నం చేసుకోవాలని అన్నారు కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ పేదల గ్నురించి ఆలోచించే పార్టీ అందుకోసమే భూమిలేని నిరుపేద రైతుల కోసం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఉపాధి హామీ పథకంలో పనిచేసిన రైతు కూలీలకు సంవత్సరానికి ₹12,000 ఇచ్చి నిరుపేదలకు అందిస్తున్నాం అన్నారు మరియు రైతు భరోసా పథకం కింద ఒక్క ఎకరాకు 12000 రూపాయలను అందిస్తున్నాం అన్నారు అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను కూడా ఇస్తున్నామని వారు అన్నారు గత పది సంవత్సరాలుగా ఏ ఒక్కరికి కూడా కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు కానీ మా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలంలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులను అందిస్తున్నాం అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట ప్రభుత్వ ఉన్నతాధికారులు, కర్నె శ్రీనివాస్,శంకరయ్య స్వామి,పిసిసి సభ్యులు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శివ రాథోడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్,రమేష్ చౌహాన్, తహేర్ అలి, వినోద్ పాటిల్, మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి, అడ్వకేట్ సంగాన్న, పిఎసిఎస్ చైర్మన్ అశోక్ రెడ్డి నెహ్రూ నాయక్,శ్రీకాంత్ రెడ్డి,వినయ్ తాజా మాజీ సర్పంచ్,మరియు జుక్కల్ గ్రామ పెద్దలు ప్రజలు,నాయకులు మహిళలు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు.



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి... జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ జనవరి 26 భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గ్నురించి తన ప్రసంగ్నం ద్వారా తెలియజేశారు. ఉత్తమ సేవలుఉద్యోగ్నులకు, సీఎంకు క్రీడ పోటీలలో పథకాలు సాధించిన క్రీడాకారులకు, ప్రశంసా పత్రాలు అందించారు.జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి భవాని చంద్ర, టిజిఐఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా ఎస్పీ రూపేష్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ ,మాధురి, డిఆర్ఓ పద్మజారాణి , అదనపు ఎస్పి సంజీవరావు,ఆయా శాఖల జిల్లా అధికారులు



పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధికారులు, పుర ప్రముఖులను కలెక్టర్ కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగ్నులకు కలెక్టర్ ప్రశంసాపత్రాలు బహూకరించారు. పోలీస్ శాఖ,వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ, , డెయిరీ, పశువైద్య, , మహిళా శిశు సంక్షేమం, నీటి పారుదల, ఫిషరీస్ తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను తిలకించారు. అంతకుముందు ప్రభుత్వం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో పాటు ఇతర సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును చాటుతూ వివిధ శాఖలు ప్రదర్శించిన సంక్షేమ పథకాలు అభివృద్ధి శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది.ఇందిరమ్మ ఇళ్లు నమూనాతో కూడిన హౌసింగ్ శకటం ప్రజలను ఆకట్టుకుంది. ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు రిపబ్లిక్ డే వేడుక



సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గ్నణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు.ప్రభుత్వ పాఠశాలల బాలబాలికలు చూడచక్కని నృత్య రీతులను అలవోకగా ప్రదర్శిస్తూ ఔరా అనిపించారు. బాలబాలికలు ఏకరూప దుస్తులు ధరించి తమ అభినయంతో అలరింపజేశారు. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని, జాతీయ సమైక్యతా భావం పెంపొందేలా దేశభక్తి గేయాలు ఆలపిస్తూ నృత్య ప్రదర్శనలతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ సందర్భంగా చిన్నారులను కలెక్టర్ తో పాటు ఇతర అతిథులు, జిల్లా ఉన్నతాధికారులు వారి వద్దకు వెళ్లి మెమోంటోలు, ప్రశంసా పత్రాలను బహూకరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకుముందు క్యాంపు కార్యాలయంలో, జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వల్లూరు మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి - వెంకటాపూర్ గ్రామంలో పాల్గొన్న అధికారులు



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలపై పైలెట్ ప్రాజెక్టు కార్యక్రమం లో భాగంగా ఆదివారం సిద్దిపేట రూరల్ మండలం వెంకటాపూర్ గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ జడ్పి సీఈవో రమేష్ పాల్గొని గ్రామస్తులకు ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. అనంతరం కార్యక్రమం ప్రారంభం కాగానే నాలుగు పథకాలపై గ్రామంలో వచ్చిన అర్హుల లిస్టును ప్రకటించారు. ప్రతి పథకంలో అర్హులు అనర్హుల లిస్టును గ్రామస్తులకు చదివి వినిపించారు. ఇందులో పేర్లు రాకుండా ఉన్న గ్రామస్తులు అభ్యంతరాలు తెలుపుతూ కారణాలు చెప్పాలని పట్టుబట్టగా దానికి సంబంధించి ఎందుకు రాలేదు కారణాలను వివరించారు. లిస్టులో పేరు రాకుండా అర్హత కలిగిన వ్యక్తులు ఉంటే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని వారి పేరు అనివార్య కారణాల వలన లిస్టులో రాకపోతే పునః పరిశీలించి నిజంగా అర్హులని తేలితే పథకాలను అందేలా ప్రభుత్వం కు ప్రజల తరఫున రెఫర్ చేస్తామని అన్నారు. అనంతరం అర్హులకు ప్రొసిడింగ్ కాపీలను అందజేసి కార్యక్రమాన్ని ముగించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మురళీధర్ శర్మ, ఎమ్మార్వో, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




తూప్రాన్: మేజర్ న్యూస్ : తూప్రాన్ మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తుఫాన్ ఆడియో కార్యాలయం ఆవరణలో ఆర్డీవో జయచంద్ర రెడ్డి, పిఎసిఎస్ కార్యాలయం ఆవరణలో బ్యాక్స్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి, మున్సిపల్ కార్యాలయం ఆవరణలో కమిషనర్ గణేష్ రెడ్డి, తాసిల్దార్ కార్యాలయంలో విజయలక్ష్మి, తూప్రాన్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శేషాద్రి, తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గడప దేవేందర్ జాతీయ జెండా ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ డైరెక్టర్ గడప దేవేందర్, మున్సిపల్ చైర్పర్సన్ మామిళ్ళ జ్యోతికృష్ణ, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, ఫ్యాక్స్ సీఈఓ దినేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన గణతంత్ర వేడుకలు..



మేజర్ న్యూస్,నంగునూర్: 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలను ఆదివారం నంగునూరు మండలంలోని వివిధ గ్రామా ల్లో ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద సరిత జాతీయ పతాకావిష్కరణ చేశారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో లక్ష్మప్ప, రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ ముందు ఎస్ఐ ఆసిఫ్ జాతీయ జెండాను ఎగరవేశారు. నంగునూరు లో గ్రామపంచాయతీ కార్యాలయం, గాంధీ విగ్రహం అంబేద్కర్ విగ్రహం వద్ద పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, ప్రాథమిక పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు పద్మావతి, ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రామస్వామి గౌడ్, ఎంఆర్సి కార్యాలయం ,నర్మెట ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి దేశిరెడ్డి, జూనియర్ కళాశాలలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ జ్యోతి, సిహెచ్సి ఎదుట డాక్టర్ రాకేష్, పిఎసిఎస్ ముందు చైర్మన్ కోల రమేష్ గౌడ్, రాజగోపాల్ పేట్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రధాన ఆచార్యులు ఏ గోవర్ధన్, వెలుగు కార్యాలయం ముందు ఏపిఎం మైపాల్, త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల వద్ద పంచాయతీ కార్యదర్శిలు, వివిధ కుల సంఘాల వద్ద అధ్యక్షులు జాతీయ జండా ఆవిష్కరించారు.

# అస్తమించిన అక్షర యోధుడు ఎమ్మెల్సీ సత్యనారాయణ

## : తెలంగాణ ఉద్యమ పోరాటంలో ప్రత్యేక పాత్ర వహించారు.



కొల్చారం మేజర్ న్యూస్ : అస్తమించిన అక్షర యోధుడు తెలంగాణ ఉద్యమకారుడు ప్రముఖ జర్నలిస్టు ఆర్ సత్యనారాయణ తెలంగాణ రాష్ట్ర అవతరణ కొరకు ఎమ్మెల్సీ పదవిని త్యాగం చేసిన గొప్ప యోధుడు అనునిత్యం ప్రజా సమస్యల కోసం తన కథనాలను కనులకు కట్టినట్టు కథనాలు రాసిఉమ్మడి మెదక్ జిల్లాకే పేరు తెచ్చిన కొల్చారం మండలం గ్రామా వరిగుంతం గ్రామానికి చెందినకలం ఆర్ సత్యనారాయణ పలు దినపత్రికల్లో పనిచేసిన ఉదయం ఈనాడుఉమ్మడి మెదక్ జిల్లా వార్త రాసి సేవలు అందించారు ఆయన సొంతంగామంజీరా తీరం అనేదినపత్రికను నడిపించినాడు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావుకు అత్యంత సన్నిహితుడుగాఉండి తెలంగాణ కోసంఎన్నో వార్తలు రాసిన అక్షర యోధుడుమాజీ ఎమ్మెల్సీఆర్ సత్యనారాయణ ఆదివారం రోజున మరణించడం కొల్చారం మండలానికి అలాగే జర్నలిస్టులకు తీరని లోటు కొల్చారం మండలం తో పాటు వరిగుంతం గ్రామ ప్రజలు అతనికి ఘనంగా నివాళులు అర్పించారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండల కేంద్రంతో పాటు గ్రామాలలో గ్రామాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం తహసిల్దార్ కార్యాలయం పోలీస్ స్టేషన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వ్యవసాయ శాఖ కార్యాలయం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాలలో ఎంపీడీవో రామ్మోహన్, తహసిల్దార్ ఏజి రహీం, ఎస్ఐ విజయ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి, ఆరోగ్య కేంద్రం సిహెచ్ఓ సూర్య ప్రకాష్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, లు జాతీయ జెండాలను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను పార్టీ మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్ జెండాను ఆవిష్కరించారు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను పార్టీ మండల అధ్యక్షులు మేక మల్లేశం ఆవిష్కరించారు, బిజెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను మండల అధ్యక్షులు మోకు ఉదయ్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు మాజీ వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలత మల్లేశం, పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిల్వర్ జూబ్లీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## పాములపర్తి ఉన్నత పాఠశాలపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఓ అపూర్వ కలయిక, పూర్వ విద్యార్థులు



మర్కుక్ మేజర్ న్యూస్ : మర్కుక్ మండలం లోని పాములపర్తి గ్రామంలో విద్యనభ్యసించిన 2000-2001 సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఇప్పలగూడెంలోని ఓ గెస్ట్ హౌస్ లో ఆదివారం గణతంత్ర దినోత్సవం రోజు ఆనందోత్సాహాల మధ్య పదవ తరగతి పూర్తి చేసుకుని 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అపూర్వ కలయికల మధ్య ఆనంద ఉత్సాహంగా జరుపుకున్నారు. ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుకున్న రోజులు, ఉల్లాసంగా ఉత్సాహంగా ఆనందంగా ఆడి పాడి అలసి సొలసిన చిన్ననాటి చిలిపి చేష్టల బాల్య జీవిత గత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ కొన్ని గంటల పాటు ఆ పాత మధుర జ్ఞాపకాల స్మృతులను గుర్తుకు తెచ్చుకుని ఆనంద డోలికల్లో తేలియాడారు. ముఖ్యంగా ఆనాటి ఉపాద్యాయులు, వారి బోధనా శైలిని గుర్తుకు తెచ్చుకుని కృతజ్ఞతలు తెలుపుకున్నారు. పదవతరగతి వరకు చదువుకున్న అప్పటి స్నేహితులు వారు చేసిన అల్లరి పనులు, చదువుల్లో, ఆటపాటల్లో పోటీ పడి చదివిన, ఆడి పాడిన రోజులను గుర్తు చేసుకుని సంతోషంతో కేరింతలు కొట్టారు. 25 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థినీ విద్యార్థులు స్నేహితులు అందరూ ఒకేచోట కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. తమకు నచ్చిన హావభావాలతో గ్రూపు ఫోటోలకు ఫోజులిచ్చి అందరూ కలిసి ఫోటోలు, వీడియోలు తీసుకున్నారు. అనంతరం అందరూ కలిసి ఏర్పాటు చేసుకున్న రుచికరమైన భోజనాలు చేసి కొంతసేపు అలా స్నేహితులతో కలిసి ముచ్చట్లు చెప్పుకుంటూ సేదతీరారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు విద్యార్థినిలు రమేష్ దాచారం, పొట్ట అశోక్ కుమార్, ఇప్పలగూడెం మాజీ సర్పంచ్ భర్త చాడ సుధాకర్ రెడ్డి, తాడూరి వెంకటేష్, తాడూరి దుర్గా ప్రసాద్, గొల్లపల్లి సంతోష్ కుమార్, సిలివేరి స్వామి, మంగి స్వామి, శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, చంద్రారెడ్డి, బంగారు రెడ్డి, పరమేశ్వర రెడ్డి, నర్సింలు, శ్రీనివాస్, బాబు, సాధుల్లా, భాస్కర్, బైండ్ల రమేష్, పూర్వ విద్యార్థినిలు సంతోషి, రజిని, రాధిక, రేఖ, స్వప్న, రేణుక, యాదమ్మ, కనకరాణి, రాజేశ్వరి, లలిత, కనకజ్యోతి, కళావతి, లావణ్య, పూలమ్మ, కనకలత, స్వరూపరాణి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు : చిట్టి దేవేందర్ రెడ్డి



కొండపాక మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అర్హులందరికీ లభిస్తాయని ఉమ్మడి మెదక్ జిల్లా డి సి సి బి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి అన్నారు ఆదివారం మండల పరిధిలోని దమ్మక్క పల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా కొత్త రేషన్ కార్డు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ప్రారంభించారు గ్రామంలో అర్హులైన వారికి చిట్టి దేవేందర్ రెడ్డి చేతుల మీదుగా ప్రెసిడెంట్ అందజేశారు మిగతావారు కూడా అర్హులైన వారిని గుర్తించి ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తారని ఆయన తెలిపారు ఇంద్రమ్మ రాజ్యంలో ఏ పేదవాడికి అన్యాయం జరగకుండా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్షణాలు ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దిలీప్ నాయక్ ఎంపీడీవో వెంకటేశ్వర్లు గ్రామం ప్రత్యేక అధికారి తిరుపతిరెడ్డి మండల వ్యవసాయ అధికారి ఏ ఈ ఓ మౌనిక మాజీ సర్పంచ్ నీల మల్లేశం వికాస్ రెడ్డి వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రజలకు అందిస్తున్నాం :టీజీఐసీసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

మెజర్ న్యూస్: ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం హామీలను నెరవేరుస్తున్నామని, గ్రామ సభలలోనే పూర్తి పారదర్శకతతో లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని టీజీఐసీసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన కొండపూర్ లో నాలుగు సంక్షేమ పథకాలను టీజేఏసీసీ చైర్మన్ నిర్మల్ రెడ్డి అధికారులతో కలిసి ప్రారంభించి 146 మందికి రేషన్ కార్డులు,308 మందికి ఇందిర మహిళలను మంజూరు చేశారు. ఈ సమావేశానికి హాజరైన టీజీ ఐసిసి చైర్మన్ రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు అందజేసి ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. సోమవారం ఉదయం లోపు రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమవుతాయని, భూమిలేని రైతు కూలీల కోసం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిందాన్నారు. ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రచారాలు ఇస్తే చూస్తూ ఊరుకునేది లేదని అన్నారు. రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకంటే చైర్మన్ వై ప్రభు, మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్, మండల తాసిల్దార్ అనిత, ఎంపిడివో శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి వెంకటలక్ష్మి, ఉప తాసిల్దార్ మర్రి ప్రదీప్ ఏవో గణేష్, మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి, సొసైటీ చైర్మన్లు మాణిక్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నర్సింలు వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్. మాజీ సర్పంచ్ వెంకటేశం గౌడ్. మార్కెట్ కమిటీ



డైరెక్టర్ శేఖర్. నర్సింలు అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి హర్షం

నాలుగు సంక్షేమ పథకాల అమలు లో భాగంగా పైలట్ ప్రాజెక్టు కింద తమ గ్రామాన్ని ఎంపిక చేసినందుకు చైర్మన్ నిర్మల జగ్గారెడ్డికి. సంక్షేమ పథకాలను తమ గ్రామస్తులకు అందించిన సహకరించిన అధికారులకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు గ్రామం తరపున మాజీ ఎంపీటీసీ నర్సింహారెడ్డి. ధన్యవాదాలు తెలిపారు.

# పదవ తరగతి టాపర్ కు నగదు బహుమతిని

## అందించిన పూర్వవిద్యార్థులు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2023-2024 విద్యా సంవత్సరం లో పదో తరగ్నతి ఫలితాల్లో టాపర్ గా నిలిచిన శంషాద్దీన్ పూర్ గ్రామానికి చెందిన కె.మధుకర్ ను 2001-2002 వ సంవత్సరం టెన్త్ బ్యాచ్ పూర్వవిద్యార్థులు ఎంఈఓ అంజయ్య తో కలిసి శాలువా పూల మాలలతో సన్మానించిన రూ. 10,000/- నగ్నదు బహుమతిని అందజేసి విద్యార్థిని అభినందించారు. ఈ ఏడాది టాపర్ గా నిలిచినా ఇద్దరికీ కూడా నగ్నదు బహుమతి అందజేస్తామని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈయొక్క కార్యక్రమంలో మొగ్నులప్ప, సాయిరాం శెట్కార్, హన్మంత్ రావ్, గోపాల్, అంజన్న, జనార్దన్, శివ ప్రసాద్, హన్మాగౌడ్,ఎంఈఓ జయ్య,ఉపాధ్యాయులు వినోద, ఖైరత్ అలీ,రజిని, సునంద,సంగీత, సునీతదేవి,శివ లక్ష్మి,అనంత్ రావు, అపర్ణ, సుకన్య, కోటేశ్వర్, శ్రవణ్ కుమార్, జ్యోతి, నాగ్నరాణి, నటరాజ్, జి. వేణు మరియు రచయ్య స్వామి,ప్రవీణ్ పాటిల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు

## మున్సిపల్ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరణ



అమీన్ పూర్ మేజర్ న్యూస్ : 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అమీన్పూర్ లో కన్నుల పండుగ్న నిర్వహించారు.ముఖ్య అతిథులుగా కమిషనర్ జ్యోతి రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి హాజరయ్యారు, అమీన్పూర్లో ఏర్పాటుచేసిన జాతీయ పతాకాలను ఎగ్నరవేసి ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్,కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు సీనియర్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అలియాబాదులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



గజ్వేల్ మేజర్ న్యూస్: సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం ములుగు మండల పరిధి అలియాబాద్ గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రెటరీ మాధురి ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రెటరీ మాధురి జెండా ఆవిష్కరణ చేశారు. పంచాయతీ సెక్రెటరీ మాట్లాడుతూ ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థను మన దేశం కలిగి ఉందన్నారు. భారత రాజ్యాంగం భారతీయులకు పవిత్ర గ్రంథం లాంటిదని తెలిపారు. పౌరులందరూ తమ హక్కులతో పాటు బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని ఆమె సూచించారు. ఈ వేడుకల్లో నసీర్, సయ్యద్, కొమ్ము మల్లేష్, రంగ ఆంజనేయులు, కొమ్ము బాలేష్, కాజా పాషా, పంజాల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

పటాన్ చెరు మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతోందని.. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మండలం రామేశ్వరం మండ గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన గ్రామసభలో నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులలో అర్హులైన 218 లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తులు స్వీకరించి.. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు చేయూతను అందిస్తున్నామని తెలిపారు. నిరుపేదల సొంతింటి కల సహకారం కోసం ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డి సి ఓ శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజా, తహసిల్దార్ రంగారావు, తాజా మాజీ సర్పంచి అంతిరెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన
### : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
### రామేశ్వరం బండ గ్రామంలో నాలుగు పథకాల ప్రారంభం



## రాష్ట్ర ప్రభుత్వం పనితీరుపై ప్రజల సంతృప్తి

**- కాంగ్రెస్ శ్రేణులు ప్రజలతో కలిసి పని చేయండి - కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందించండి**
**- ప్రతిపక్ష పార్టీల నిజస్వరూపాన్ని ప్రజలకు వివరించండి - టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు**
**- అధికారుల సమన్వయంతో ముందుకు వెళ్లాలి : టిపిసిసి ప్రధాన కార్యదర్శి బండారి శ్రీకాంత్ రావు**



గజ్వేల్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనితీరుపై ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని, కాంగ్రెస్ శ్రేణులు ప్రజలతో కలిసి పని చేయాలని టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన గజ్వేల్ మండలం జాలిగామలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందించేందుకు అధికారులతో సమన్వయంతో కలిసి ముందుకెళ్లాలని సూచించారు. రాజకీయ లబ్ధి కోసం గుంట నక్కల్లాగా వేచి చూస్తున్నా ప్రతిపక్ష పార్టీలకు ఎలాంటి అస్త్రాలను అందివ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను నిజాయితీ, నిబద్ధతతో, పారదర్శకంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజల కనీస అవసరాలను పట్టించుకున్న పాపాన పోలేదని, ఒక్కరికి కూడా రేషన్ కార్డును అందివ్వలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలను అందించే ప్రయత్నం చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను అయోమయంలోకి నెట్టేస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీల నిజస్వరూపాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలకు వివరించాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ప్రతిపక్ష పార్టీలు తీవ్ర ప్రయత్నాలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై పనికిమాలిన అవాకులు, చవాకులు పేలుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం తమను పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఆలోచన చేస్తూ వివిధ పథకాలను అందిస్తూ ముందుకు వెళుతుందని ప్రజలు గ్రహించారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ప్రతిపక్ష పార్టీలకు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వానికి, నాయకులకు తగిన గుణపాఠం చెప్పి ఇంటికి పంపించినా వారికి జ్ఞానోదయం కలగకపోవడం విచారకరమన్నారు. ఈ సమావేశంలో గజ్వేల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బయ్యారం మల్లారెడ్డి, గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోహన్ అన్న గారి రాజిరెడ్డి, గజ్వేల్ పట్టణ సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ బాబా, ములుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము విజయకుమార్, కొండపోచమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ భాస్కర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సమీర్ ఇర్షాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ ఫరూక్ జానీ, జాలిగామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు శ్రీనివాస్, కప్పు భాస్కర్, బాలయ్య గారి రాజు గౌడ్, శేర్ల భాస్కర్, పంజాల రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కౌడిపల్లి లో ఘనంగా 76వ భారత గణతంత్ర వేడుకలు - రేపలాడిన మువ్వన్నెల జాతీయ జెండా



కౌడిపల్లి మేజర్ న్యూస్: భారత 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మండల కేంద్రమైన కౌడిపల్లి తో పాటు అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. కౌడిపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సెక్రెటరీ వెంకటేశం , కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఎస్బిఐ బ్యాంక్ వద్ద మేనేజర్ నర్సయ్య , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి హెచ్ఎం పద్మ ,పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి, సమీకృత బాలికల వసతి గృహం వద్ద వార్డెన్ నర్సమ్మ, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపిడివో శ్రీనివాస్, తాసిల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్వో ఆంజనేయులు, అగ్రికల్చర్ కార్యాలయం వద్ద ఏడిఏ పుణ్యవతి, పంచాయతీ రాజ్ కార్యాలయం వద్ద డిఈఈ అమరేశ్వర్, ఐకెపి కార్యాలయం వద్ద ఏపీఎం సంగమేశ్వర్, పశు వైద్య కార్యాలయం వద్ద అసిస్టెంట్ చేన్నయ్య, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద డాక్టర్ శ్రీకాంత్, ఎమ్మార్సీ వద్ద ఎంఈఓ బాలరాజ్ ,ఆదర్శ వసతి గృహం వద్ద ఎస్టీ వసతి గృహం వద్ద ఇన్చార్జ్ వార్డెన్ జయరాజ్, బీసీ హాస్టల్ వద్ద వార్డెన్ ప్రణయ్ కుమార్ . ఎస్టి మినీ గురుకులంలో శ్రీ ప్రియ, మండల పరిధి అన్ని గ్రామాలలో పంచాయతీ కార్యాలయ వద్ద పంచాయతీ, స్పెషల్ ఆఫీసర్ ,కార్యదర్శులు పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు,అంగన్వాడీ కేంద్రాలవద్ద అంగన్వాడీ టీచర్లు, జాతీయ జెండాలను ఆవిష్కరించారు అనంతరం ఆయా పాఠశాలలో విద్యార్థులు వివిధ వేషధారణలలో ఆకట్టుకున్నారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజు నాయక్ , బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సారా రామ గౌడ్, నాయకులు అమర్ సింగ్ రాథోడ్,కౌడిపల్లి హై స్కూల్ మాజీ ఎస్ఎంసి చైర్మన్ జగన్, అధికారులు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు నాయకులు పాల్గొన్నారు.

## వెల్మకన్న పాఠశాలలో జరిగిన ఆట పోటీలకు
### బహుమతులు ప్రధానం

కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి మండలం వెల్మకన్న పాఠశాలలో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పిల్లలకు నిర్వహించిన ఆట పోటీలకు వెల్మకన్న మాజీ సర్పంచ్ ఖాజిపేట రాజేందర్ బహుమతులు ప్రధానం చేశారు. గత పదవ తరగ్నతి పరీక్షలో కొట్టాల గ్రామానికి చెందిన వెల్మకన్న పాఠశాల విద్యార్థి కుమ్మరి ఉదయ్ కి అత్యధిక మార్కులు వచ్చిన సందర్భంగా వెల్మకన్న మాజీ సర్పంచ్ ఖాజిపేట రాజేందర్ ప్రైజ్ మనీ ఇవ్వడం జరిగింది. పాఠశాల విద్యార్థులకు ఆటపోటీల బహుమతులు ఇచ్చి సహకరించిన రాజేందర్ ని మరియు పదవ తరగతి లో అత్యధిక మార్కులు వచ్చిన కుమ్మరి ఉదయ్ ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరోజ మరియు ఉపాధ్యాయ బృందం శాలువాతో సన్మానించారు.

## ప్రజా పాలన పథకాల ప్రారంభోత్సవం

తూప్రాన్: మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలంలోని ఇమాంపురం గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా హామీ ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు,



ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు గ్రామసభలో పలు పథకాలకు సంబంధించి పలువురు లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పి సిఈఓ ఎల్లయ్య, తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి, తాసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో శేషాద్రి, డిప్యూటీ తాసిల్దార్లు శ్రీకాంత్, ప్రభుదాస్, ఆర్ ఐ ప్రేమ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత నేత మహేందర్ రెడ్డి, కౌన్సిలర్ రవీందర్ రెడ్డి, భగవాన్ రెడ్డి, తూప్రాన్ పట్టణ అధ్యక్షులు రవీంద్ర గుప్తా, పలువురు పాదప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
### మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి



మద్దూర్/మేజర్ న్యూస్ : ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి అన్నారు. ఆదివారం మద్దూరు దూల్మిట్ట మండలాల్లోని ధర్మారం కూటిగల్, గ్రామాలలో ఆహార భద్రత,ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, లబ్ధిదారులకు అధికారులతో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వమని ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. ప్రజా సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తుందన్నారు. అధికారంలోకి వచ్చి సంవత్సరంలోపే ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు ఏజే రహీం, మధుసూదన్, ఎంపీడీవో రామ్మోహన్, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి రాధిక, ఏవో రామకృష్ణ, ఈసీ పరశురాం, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, బోయిని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మేక మల్లేశం, నాయకులు బొంగురం శేఖర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు అశోక్, మాధవ్ జాదవ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.